

అమిత్‌షా సమావేశానికి తరలి వెళ్తున్న బీజేపీ నాయకులు

## అమిత్‌షా సమావేశానికి తరలిన నేతలు

**పెద్దశంకరంపేట, మార్చి 26 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలోని బసవ కళ్యాణ్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా సమావేశానికి పెద్దశంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ ఆధ్వర్యంలో ఆదివారం మండల బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. మండల బీజేపీ నాయకులు బండల శ్రావణ్, మంగలి కృష్ణకుమార్, బొగుడాల కృష్ణ, సురేష్, సంగమేశ్వర్, కిషన్, కుమార్ తదితరులు పలు వాహనాలలో తరలి వెళ్లారు.

## రమణాగౌడ్‌ను సన్మానించిన ఎమ్మెల్యేలు



రమణాగౌడ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**శివ్వంపేట, మార్చి 26 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వై.రమణాగౌడ్‌ను మెదక్ జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా ఆదివారం జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు వారి స్వగృహాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డిలు మాట్లాడుతూ యువకుడైన రమణాగౌడ్‌కు గౌడ సంఘంలో సముచిత స్థానం కల్పించడం గొప్ప విషయమని వారు అభినందించారు. శివ్వంపేట మండలంలో రమణాగౌడ్ నాయకత్వంలో పార్టీ కార్యక్రమాలన్నీ వంద శాతం విజయవంతం చేస్తున్నాడని వారు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపీపీ అధ్యక్షులు స్వరూప నరేందర్‌రెడ్డి, శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, నాయకులు బుర్ర సత్యనారాయణగౌడ్ తదితరులు ఉన్నారు.

## నల్లపోచమ్మ జాతరకు హాజరైన ఎమ్మెల్యే



నల్లపోచమ్మ జాతరలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే తదితరులు

**శివ్వంపేట, మార్చి26 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామంలో రెండు రోజులుగా జరుగుతున్న నల్ల పోచమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొనగా తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవాలయాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని మదన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వెంట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కేహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి కీర్తన హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సినీ ప్లానెట్ అధినేత మామిడి మల్లారెడ్డి, నాయకులు నాయిని వేణుగోపాల్‌రెడ్డి, జంగం వెంకటేష్, కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, మేకల యాదిరెడ్డి, కల్లూరి పాండురంగం, మాజీ సర్పంచి కల్లూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంగాయిపేటలో బోనాల ఊరేగింపు



బోనాల ఊరేగింపు దృశ్యం

**కొల్చారం, మార్చి26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లికి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, శివ సత్తుల పూనకాలు, యువకుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ముత్యాలమ్మ తల్లికి ప్రదక్షిణలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పాశం మానస శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రాజు, సంగమేశ్వర్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు సంగారెడ్డికి మంత్రి హరీష్‌రావు రాక

**సంగారెడ్డి బ్యూరో మార్చి 26,ప్రభాతవార్త:** సంగారెడ్డిలో పలు అబివృద్ధి పనులలో పాల్గొనేందుకు రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు సోమవారం జిల్లాకేంద్రమైన సంగారెడ్డికి వస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎ.శరత్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొని, శ్రీశైలంకు వెళ్ళే నూతన బస్సులను ప్రారంభించి, జిల్లాస్థాయి జాతీయ పంచాయతీ అవార్డులను ప్రధానం చేస్తారని తెలిపారు.

## హనుమాన్ దేవాలయానికి రూ. 30 వేల విరాళం

**శివ్వంపేట, మార్చి 26 ప్రభాతవార్త:** నర్సాపూర్ మండలం అచ్చంపేట గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన హనుమాన్ దేవాలయ నిర్మాణానికి గాను జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త ఆదివారం ఆలయ నిర్వాహకులకు 30 వేల రూపాయల నగదు విరాళాన్ని అందజేయడం జరిగింది. దైవ సంకల్పం తనకు ఉందని, ఈ ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని దేవస్థానాల నిర్మాణాలకు తన వంతుగా విరాళాలు అందజేస్తున్నట్లు మహేష్‌గుప్త విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పీఏసీఎస్ చైర్మన్ కృపాచారి, భిక్షపతి, నర్సయ్య, శంకర్, రమేష్, పూలకంటి మల్లేష్, బోయిని సుదర్శన్, నాయకులు పోచాగౌడ్, వంజరి కొండల్, రెడ్యా తండా గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్ నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న జెడ్పీటీసీ మహేష్‌గుప్త

# సిఎం కెసిఆర్ లక్ష్యాన్ని నీరుగార్చిన అధికారులు

**డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులను గుర్తించడంలో విఫలం**
**మరోసారి విచారణ చేపట్టాలి**



గజ్వేల్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇల్లు

గజ్వేల్, మార్చి 26 (ప్రభాతవార్త): ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళను ఇవ్వాలనే లక్ష్యంతో గత ఏడు సంవత్సరాల క్రితం మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత గజ్వేల్‌లో ఏర్పాటుచేసిన తొలి బహిరంగ సభలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎవరూ ఇల్లులేని నిరుపేదలు ఉండవద్దని తన సంకల్పం అని, ఇల్లులేని నిరుపేదల కోసం 5వేల ఇళ్ళను మంజూరు చేస్తానని చెప్పి గజ్వేల్ పట్టణ శివారులో సంగాపూర్ రోడ్డులో 1250 ఇళ్ళను నిర్మాణం చేశారు. అట్టి ఇళ్ళ కోసం గత మూడు సంవత్సరాల క్రితం అధికారులు ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ళను కేటాయిస్తామని, దరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో గత రెండున్నర సంవత్సరాల క్రితం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సుమారు ఇల్లులేని నిరుపేదలు 3150 మంది డబుల్ బెడ్‌రూం ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికారుల కాలయాపన వల్ల రెండున్నర సంవత్సరాల నుండి గత నెల రోజుల క్రితం మున్సిపల్ కార్యాలయంలో 1350 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు జాబితాను విడుదల చేశారు. దాంతో అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు మంజూరు చేయలేదని లబ్ధిదారులకు మద్దతుగా రోడ్డెక్కి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పెద్దఎత్తున రాస్తారోకో, నిరసనలు చేశారు. దాంతో అధికారులు మరోసారి లబ్ధిదారుల విచారణ చేపట్టి అర్హులకు కేటాయిస్తామని చెప్పి మరో వారం రోజుల్లో మరో లీస్టును అధికారులు మున్సిపల్ కార్యాలయంలో 1350 మంది లబ్ధిదారుల పేర్లతో తుది జాబితాను విడుదల చేశారు. అదేరోజు రాత్రి గజ్వేల్ పట్టణానికి చెందిన ఓ మహిళ తుది జాబితాలో తన పేరు రాలేదని మనస్థాపంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నంకు యత్నించింది. దీంతో ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, పాలకవర్గ సభ్యులు పరామర్శించి అధికారులు మరోసారి డబుల్ బెడ్‌రూం జాబితాను ఎక్వయిరీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించడంతో నూతనంగా మరో 250 మంది దరఖాస్తులు తీసుకొని అధికారులు 1550 మంది జాబితాను తయారుచేశారు. ఉగాదికి ఒకరోజు ముందు లబ్ధిదారులకు పట్టణంలోని మహతి ఆడిటోరియం వద్ద 1550 మందికి గానూ 1100 మంది పేర్లను డ్రా ద్వారా ఎంపిక చేశారు. ఎంపికలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికే అధికంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ళు మంజూరు కావడంతో గత నాలుగు సంవత్సరాల నుండి ఇల్లు లేక కిరాయి ఇళ్ళలో ఉంటూ దరఖాస్తు చేసుకొని ఇల్లు వస్తాయని ఆశలో కాలం వెళ్ళదీస్తున్న అన్ని అర్హతలు ఉన్న నిరుపేదలకే లక్కీ డ్రాలో ఇల్లు రాకపోవడంతో చాలా మంది మనస్థాపానికి గురయ్యారు. ముమ్మాటికి అధికారుల నిర్లక్ష్యం వల్లే అర్హులు అనర్హులుగా మారారని, అనర్హులు అర్హులుగా మారారని వాపోతున్నారు. ఇప్పటికైనా 1100 మందిలో మరోసారి ఎంక్వయిరీ చేసి అసలైన లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇళ్ళను మంజూరు చేయాలని కోరుతున్నారు.

**డబుల్ బెడ్‌రూం ఇల్లు రాలేదని అస్వస్థతకు గురైన ఉద్యమకారుడు**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గత వారం రోజుల క్రితం గడా అధికారి ముత్యంరెడ్డి, ఆర్డీఓ విజయేందర్‌రెడ్డిలు గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో 1550 మంది లబ్ధిదారుల పేర్లతో లక్కీ డ్రా తీయగా అందులో ప్రజ్ఞాపూర్ 3వ వార్డుకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మద్రి నర్సింలు పేరు రాకపోవడంతో మనస్థాపానికి గురై గత నాలుగు రోజుల నుండి ఆహారం తీసుకోకపోవడంతో నీరసించి అస్వస్థతకు గురయ్యాడు. దీంతో కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. డబుల్ బెడ్‌రూం రాకపోవడంతోనే తన భర్త ఇలా అయ్యాడని అతని భార్య ఆవేదన వ్యక్తం చేసింది. తమకు నిలువ నీడలేదని, గత నాలుగు సంవత్సరాల క్రితమే డబుల్ బెడ్‌రూం ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నామని, లక్కీ డ్రాలో తమ పేరు రాకపోవడంతో ఆవేదనకు గురైనట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయించాలని కోరుతున్నట్లు తెలిపారు.

## సిపిఎం జనచైతన్యయాత్రను జయప్రదం చేయాలి

**రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు నరసింహారావు**

**ఘట్‌కేసర్, మార్చి 26, ప్రభాతవార్త:** బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ నిర్వహిస్తున్న జన చైతన్యయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు డీజీ.నరసింహారావు పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్‌లోని సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28 యాత్ర యాదాద్రి జిల్లా నుంచి మధ్యాహ్నం 3 గంటలకు అవుషాపూర్‌కు చురుకుంటుందని అక్కడి నుంచి ఘట్‌కేసర్ మీదుగా మేడిపల్లి, ఉప్పల్, చిలుకానగర్, నాచారం, మ ల్లాపూర్, మౌలాలి మీదుగా ఇసిఐఎల్‌కు వెళ్తుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఈడి, ఐటీలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీలపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్ప దుతుందని ఆయన ఆరోపించారు. ఈనెల 29న జనచైతన్యయాత్ర ముగింపు సందర్భంగా హైద రాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సీపీఎం కార్యదర్శివర్గసభ్యులు చింతల యాదయ్య, ఎ.అశోక్, జిల్లా సభ్యులు రాథోడ్ సంతోష్, ఘట్‌కేసర్ మండల కార్యదర్శి ఎన్.సబిత, నాయకురాలు నాగమణి, అరుణ, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులను ప్రభుత్వమే పరిరక్షించాలి

**బాలల హక్కుల ప్రజాధ్వని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుభాష్**

**ఆమనగల్లు, మార్చి26, ప్రభాతవార్త:** బాలల హక్కులను కాపాడడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ, బాధ్యతను స్వీకరించాలని బాలల హక్కుల ప్రజా ధ్వని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచుకట్ల సుభాష్ అన్నారు. రాష్ట్రంలో బాలల హక్కుల మీద యథేచ్ఛగా ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం హెచ్‌ఆర్‌సి, పిఎఆర్‌ఎ, పివిసిఆర్ ఆర్గనైజర్ కొమ్ము తిరుపతితో కలిసి కంచుకట్ల సుభాష్ విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన బాలల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసుతులు, కనీస అవసరాల కొరత ఏర్పడి బాలలు ఎంతో ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత కొరవడి పోషకాలు అందడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును మార్చుకుని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కూనపురి శ్రీశైలం, గొట్టిముక్కల ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## ప్రశ్నించే గొంతును నొక్కడం అప్రజాస్వామికం

**సీపీఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మిపండిత్**

**తాండూరు, మార్చి 26, ప్రభాతవార్త :** ప్రశ్నించే గొంతు నొక్కాలని ప్రయత్నించడం అప్రజా స్వామికమని సీపీఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ అన్నారు. సీపీఎం పార్టీ జనచై తన్య యాత్ర ఆదివారం వికారాబాద్‌కు చేరుకోవడంతో సీపీఐ జిల్లా కార్యదర్శి వియలక్ష్మిపండిత్ పాల్గొని యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, ప్రభుత్వ అవినీతి, అక్రమా లను ప్రశ్నించే ప్రతిపక్షాలను, సామాజిక కార్యకర్తలను, పాత్రికేయులను గొంతు నొక్కాలని ప్రయ త్నిస్తుందని, అబద్ధపు కేసులతో, దాడులతో భయాందోళనకు గురిచేస్తుందని అన్నారు. ఉద్యోగాలు లేక, ఉపాధి కరువై, ఆదాయాలు తగ్గిపోయిన సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ, వారి బ్రతుకులు దుర్భరం చేసేవిధంగా పన్నులు పెంచడంతో పాటు గ్యాస్, నిత్యావసర ధరలు పెంచేసి ప్రజల రక్తాన్ని పిండుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడి, అమిత్‌షాలు వారికి అత్యంత సన్నిహితులు, బినామీలైన ఆదాని, అంబానీలకు కమిషన్ల కోసం దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యవాదులందరూ మక్తకంఠంతో ఖండించాలని అన్నారు.

## ఘనంగా వేంకటేశ్వర స్వామి రథోత్సవం

**బ్రహ్మోత్సవాల్లో ముగిసిన ప్రధాన ఘట్టం**
**కొనసాగిన కాడెద్దుల బండలాగుడు పోటీలు**

**కొడంగల్, మార్చి 26ప్రభాతవార్త :**

తిరుమల తిరుపతి దేవస్థానం అనుసంధానంగా కొనసాగుతున్న శ్రీమహాలక్ష్మీ వెంకటేశ్వరస్వామి 43వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.ప్రతిరోజు ప్రత్యేక వాహ నాలపై స్వామివారి దర్శనంతో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టంగా పేరొందిన రథోత్సవాన్ని ఆదివారం ప్రత్యేక పూజలతో ఘనంగా నిర్వహించారు.రథోత్సవం సందర్భంగా ఉదయం వేళల్లో శ్రీనివాసుడు దేవస్థానం నుంచి వైభవంగా అలంకరించిన రథోత్సవంపై జాతర స్థలం వరకు ఊరేగింపుగా చేరుకొని భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం వేళలో అశ్వవాహనం వీధి ఉత్సవంతో పురవీధుల్లో స్వామివారికి ఊరేగింపుగా తీసుకు వెళ్ళారు. తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు బాలాజీ ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలతో బ్రహ్మోత్సవాలు భక్తులందరికి దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందించారు. రథోత్సవంలో మహి ళలు భక్తిశ్రద్ధలతో స్వామివారి పాటలను ఆలపించడం చోటు చేసుకుంది.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. రథోత్సవంలో కొడంగల్ పట్టణ వాసులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం గోవింధ నామస్మరణతో మారుమ్రోగింది.

**ఆకట్టుకున్న కాడెద్దుల బండలాగుడు పోటీలు**

శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన రథోత్సవం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే కాడెద్దుల బండలాగుడు పోటీలు ఆనందోత్సవాల మధ్య కొనసా గాయి. జాతర స్థలంలో తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు బాలాజీ,డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ ప్రభుత్వ వైద్యులు రవీం ద్రయాదవ్,రావులపల్లి సర్పంచ్ ఆర్.రమేష్‌రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ తదితరులు బండలాగుడు పోటీలను జెండా ఊపి ప్రారంభించగా కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల్లోని రైతులు తమ కాడెద్దులతో బండలాగుడు పోటీల్లో ఉత్సాహంగా 42 జతల ఎద్దులు పాల్గొన్నాయి.ఉత్సాహ భరితంగా సాగిన పోటీల్లో బొం రాస్‌పేట్ మండలం రేగడిమైలారం తండాకు చెందిన వెంకట్ నాయక్‌కు చెందిన కాడెద్దులు ప్రథమ బహుమతి సాధించగా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రవీంద్రయాదవ్ చేతుల మీదుగా 25 తులాల వెండి కడియాలు అందజేశారు.అలాగే కొడంగల్ పట్ట ణానికి చెందిన దండ్ల వెంకటయ్య కాడెద్దులు ద్వితీయ బహుమతి సాధించంగా మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి తరపున ఆయన సోదరుడు రావులపల్లి సర్పంచ్ రమేష్‌రెడ్డి 15 తులాల వెండి కడి యాలు అందజేశారు.అలాగే కొడంగల్ పట్టణానికి చెందిన బొంబాయి కుర్మయ్య కాడెద్దులు తృతీయ బహుమతి సాధించగా మున్సి పల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ చేతుల మీదుగా 10 తులాల వెండి కడియాలు అందజేశారు.కాగా బండలాగుడు పోటీల్లో పాల్గొన్న కాడెద్దులు గాయపడితే చికిత్స అందించేందుకు గాను పశువైద్య శాఖ సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్,రత్నం,ప్రశాంత్‌లతో పాటు పోటీల నిర్వహకులు మురారీ వశిష్ట,రామకృష్ణారెడ్డి,గోపాల్, బాలప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**నందారం ఓంప్రకాష్ ఆధ్వర్యంలో అన్నదానం**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ధర్మకర్త కొడంగల్ పట్టణానికి చెందిన నందారం ఓంప్రకాష్ అద్వర్యంలో జాతర స్థలంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అలాగే సత్యసాయి సేవా సమితి ఆద్వర్యంలో జాతరకు తరలివచ్చే భక్తులకు ఎండలో ఉపశ మనం పొందేందుకు గాను సేవా సమితి సభ్యులు దశరత్, శివశంకర్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు తదితరులు భక్తులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి తాగునీటిని అందజేశారు.

# పారిశ్రామికరంగ అభివృద్ధికి సిఎం కెసిఆర్ కృషి

**-త్వరలో గజ్వేల్‌లో యూనివర్సిటీ ఏర్పాటు**
**-నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కొరత లేదు**
**-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, మార్చి 26 ప్రభాతవార్త :**

దినదినాభివృద్ధి చెందుతున్న గజ్వేల్ రియల్ ఎస్టేట్ రంగానికి స్వర్గధామంగా మారిందని, పారిశ్రామిక రంగ అభివృద్ధికి సిఎం కెసిఆర్ పెద్దపీట వేశారని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామ శివారులో మున్సిపల్ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్యగుప్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్‌ఆర్ డెవలపర్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ములుగులో ఇప్పటికే హార్టికల్చర్ యూనివర్సిటీ మరియు పరిశోధన కేంద్రం ఏర్పాటు కాగా త్వరలో ఎడ్యుకేషన్‌హబ్ యూనివర్సిటీ కాబోతుందని స్పష్టం చేశారు. గజ్వేల్‌లో రైల్వేలైన్ నిర్మాణం పూర్తి చేసుకోవడం, రింగ్‌రోడ్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో గజ్వేల్ దశాదిశా మారిపోయిందని తెలిపారు. వర్గల్ పట్టణ శివారులో బడా పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఇప్పటికే నాలుగు పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కేటాయించి అనుమతులు ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిగుప్త, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఎంపిపి దాసరి అమరావతి, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మతీన్, మదర్సా చైర్మన్ హైదర్‌పటేల్, పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు నవాజ్‌మీరా, సీనియర్ నాయకులు విరాసత్‌అలీ, నంగునూరి సత్యనారాయణ, కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీనివాస్, పంబాల అర్చనశివకుమార్, ఐవిఎఫ్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్‌గుప్త, సర్పంచ్ శేఖర్‌గుప్త, తోట బిక్షపతిగుప్త, సంజయ్‌గుప్త, గోపిశెట్టి అశోక్‌గుప్త, ప్రదీప్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## సర్పంచి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి

**శివ్వంపేట, మార్చి 26 ప్రభాతవార్త:**

వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామ సర్పంచి శంకర్‌రెడ్డి తండ్రి శనివారం రాత్రి చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ ఆది వారం ఉదయం ఆ గ్రామానికి వెళ్లి శంకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. అదేవిధంగా సికింద్లాపూర్ గ్రామానికి చెందిన చాకలి నర్సయ్య ఆదివార అకస్మాత్తుగా చనిపోవడం జరిగింది. హరికృష్ణ ఆ గ్రామాని వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీపీ హరికృష్ణ వెంట వెల్దుర్తి ఎంపీపీ అధ్యక్షులు స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు రమేష్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి, చర్లపల్లి సర్పంచి అశోక్‌రెడ్డి, సికింద్లాపూర్ సర్పంచి ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచి రామారం నర్సింలు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జి. శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## చాకరిమెట్ల దేవస్థానం ప్రధాన అర్చకుడిగా శ్రీవత్సవశర్మ

**శివ్వంపేట, మార్చి 26 ప్రభాతవార్త:** ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్కుల గ్రామ పంచాయితీ పరిధిలో చాకరిమెట్లలో వెలసిన శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రధానఅర్చకులుగా శివ్వంపేటకు చెందిన ప్రముఖ వేద పండితులు శాస్త్రుల వామనశర్మ కుమారుడు శ్రీవత్సవశర్మను నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రకటనను కూడా దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈవ సార శ్రీనివాస్ కూడా ధృవీకరిస్తూ మీడియాకు తెలిపారు. అనేక సంవత్సరాలుగా వామనశర్మ చాకరిమెట్ల దేవాలయలో అర్చకులుగా పనిచేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులుగా నియమితులైన శాస్త్రు శ్రీవత్సవ శర్మను అభినందించిన వారిలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచి బాలమణి నరేందర్, ఎంపీటీసీ సభ్యులు నువ్వుల దశరథ్ తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**పటాన్‌చెరు, మార్చి 26 ప్రభాతవార్త:**

జిన్నారం మండలం గడ్డ పోతారం గ్రామానికి చెందిన బాలుగారి కలమ్మ గత కొన్ని రోజులుగా ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్సపొందుతూ ఆదివారం ఉదయం తెల్ల వారుజామున మృతి చెందారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్‌కకు తెలియజేయగా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ద్వారా ఆమె భర్త సత్తయ్యకు అందజేశారు. కార్యక్రమంలో గడ్డ పోతారం వార్డు భస్యులు మద్దూరి కార్తీక్, మద్దూరి పటేల్, శివశంకర్, మాజీ సర్పంచి ఎంపీ అశోక్, గడ్డపోతారం, చెట్లపోతారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారబోయిన కుమార్, మత్స్యశాఖ అధ్యక్షులు బాలుగారి నర్సింలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ఎల్ఎల్‌బి ప్రదీప్, అర్జున్, బాలుగారి శ్రీనివాస్, బి. శ్రీనివాస్, బోయ భిక్షపతి, పోలీస్ పటేల్ సత్యనారాయణ, బోయిని యాదగిరి, రవి, గిరి ప్రసాద్, కొర్లకుంట రాజు, వంట రాజు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

**-ఆత్మ కమిటీ డైరెక్టర్ చిన్న రాయన్న**

**వెల్దుర్తి, మార్చి 23 ప్రభాతవార్త:**

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం అని కౌడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ చిన్న రాయన్న అన్నారు. ఆదివారం కొల్చారం మండల పరిధిలోని నాయిని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన లంబాడి శాంతికి రూ.30 వేలు, డక్కలి పద్మకు రూ.32 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కౌడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ చిన్న రాయన్న సర్పంచి కర్రె లచ్చయ్య, వెంకట్ నర్సింలు, దాసు రాములుతో కలిసి అందజేశారు. చెక్కుల మంజూరుకు కృషి చెసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

**నర్సాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:** ట్రాక్టర్ వచ్చి ఢీకొని ఒక మహిళా మృతి చెందిన సంఘటన నర్సాపూర్ పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం... హత్నూర మండలం చింతల్‌చెర్వు గ్రామానికిచెందిన సారుగు స్రవంతి(30) తల్లిగారు గ్రామం కాగజ్ మద్దూర్‌కు ఉగాది పండగకు వచ్చిందని తెలిపారు. ఆదివారం ఉదయం తిరిగి అత్తగారింటికి చింతల్‌చెర్వు వెళ్తున్న క్రమంలో కాగజ్ మద్దూర్ లోని జితేందర్ క్లినిక్ వద్దకు రాగానే వెనక నుండి ట్రాక్టర్ ఢీకొట్టిందని తెలిపారు. దీంతో తీవ్ర గాయాలైన స్రవంతిని సూరారంలోని నారాయణ హృదయాలయ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి యాదాగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. కాగా మృతురాలికి భర్త ప్రభుగౌడ్ ఇద్దరు పిల్లలున్నట్లు ఆయన తెలిపారు.

## తాగుడుకు బానిసైన యువకుడి ఆత్మహత్య

**కొండపాక, మార్చి 26, ప్రభాతవార్త:** తాగుడుకు బానిసైన వ్యక్తి డబ్బులు లేకపోవడంతో మనస్థాపనికి గురై చెట్టుకు ఉరే వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొడకండ్ల గ్రామంలో చోటు చేసుకుంది. కుకునూరుపల్లి ఎస్సై పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం కొడకండ్ల గ్రామానికి చెందిన ఎడ్ల శ్రీకాంత్ (23). శనివారం రాత్రి తల్లి అనసూయను తాగుడుకు డబ్బులు ఇవ్వాలని ఆడుగగా తనవద్ద లేవని తెలుపడంతో బోజనం చేసిన తర్వాత బయటకు వెళ్లి వస్తానని తల్లితో చెప్పి వెళ్లిపోయాడని చాల సేపటివరకు వేచి చూసిన తల్లి బయటకు వచ్చి చూడగా తన ఇంటి పక్కనున్న చెట్టుకు తాడుతో ఉరి వేసుకొని ఉన్నాడని తెలిపారు. గత కొన్ని రోజుల నుండి తాగుడుకు బానిసైనడని తన కుమారుని మృతిలో ఎవరిపై ఎలాంటి అనుమానంలేదని మృతుని తల్లి అనసూయ ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టు మార్ధం కొసం తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఆర్టీసీ బస్సు, లారీ ఢీ : పలువురికి గాయాలు

**కొత్తూర్, మార్చి 26, ప్రభాతవార్త :**

ఆర్టీసీ బస్సు లారీ ఢీకొనడంతో సుమారు 15మందికి తీవ్ర గాయాలు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... 100 డయల్ నెంబర్ ద్వారా సమాచారం అందిన పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. శనివారం అర్ధరాత్రి సుమారు 12గంటల సమయంలో నేషనల్ హైవేపై తిమ్మాపూర్‌కు దగ్గర్‌లోని దుని పాలిమర్స్‌కంపెనీ ఎదురుగా సీఎంటీఎల్ నుండి స్టీల్ లోడుతో వెళ్తున్నటువంటి కంటైనర్‌ను, వనపర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుముందు వెళ్తున్న కంటైనర్ లారీని వెనుక నుండి ఆర్టీసీ బస్సు ఢీకొనగా ఆర్టీసీ బస్ డ్రైవర్, కండక్టర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్టిల్ లోడుతో వెళ్తున్నటువంటి కంటైనర్ లారీకి ఎలాంటి ప్రమాద సూచికలు, రేడియం స్టిక్కర్ లేకుండా అజాగ్రత్తగా వెళ్లడంతో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో లారీని సరిగ్గా గమనించక పోవడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణి కులకు దాదాపు 15మంది ప్రయాణికులకు స్వల్పగా యాలు అయ్యా యన్నారు. వీరందరిని చికిత్స నిమిత్తం అంబులెన్స్ ద్వారా ఉస్మానియా ఆసుపత్రికు తరలించామన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, మార్చి 26, ప్రభాతవార్త:**

ఆర్థిక ఇబ్బందులతో ఓ భవననిర్మాణ కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో ఉంటున్న మేస్త్రీ పనిచేసే పునరం నాయక్ (35) ఉదయం తన గదిలో సీలింగ్‌రాడుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడు పునరం నాయక్ మధ్యప్రదేశ్ రాష్ట్రం చింద్వార, దమహ్యాడ్, అంబమలికి చెందిన వాడు కాగా మేస్త్రీగా పని చేస్తున్నాడని, ఇంకా వివాహం కాలేదని తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆత్మహత్యకు ఆర్థిక సమస్యలే కారణంగా తెలుస్తోందని, మృతుని సోదరుడు బోడుప్పల్‌కు చెందిన గురుప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని సీఐ పేర్కొన్నారు.


గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ వివేక్

## ఇసుక లారీలు అడ్డుకున్న గ్రామస్థులు

**-సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఎస్ఐ వివేక్**

**అక్కన్నపేట, మార్చి26ప్రభాతవార్త :** గౌరవెల్లి ప్రాజెక్టు పనులకు తరలిస్తున్న ఇసుక లారీలను ఆదివార ం రోజున గౌరవెల్లిలో యువత అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్టు కొరకు ఇసుక తరలిస్తున్న లారీలు ఓవర్ స్పీడ్ వల్ల తమ గ్రామంలోని రోడ్లు పూర్తిగా ధ్వంసం కావడంతో పాటు వారి అతి వేగంతో ప్రయాణికులు, రోడ్డు పక్కన ఇండ్లు ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించి లారీల ఓవర్ స్పీడ్‌ను అదుపు చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీలను గ్రామస్థులు అడుకున్నారని విషయం తెలుసుకున్న ఎస్ఐ తాండ్ర వివేక్ అక్కడికి చేరకుని ధ్వంసమైన రోడ్లను మరమ్మత్తులు చేపిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. లారీలను అడ్డుకున్న వారిలో గౌరవెల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి వీరాచారి, కర్ణకంటి నరేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## అరేపల్లిలో వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట


మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**నంగునూర్, మార్చి 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అక్కెన్నపల్లి మదిర అరేపల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరై అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. పోచమ్మ తల్లి దయతో సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కరువు తొలిగిపోయిందన్నారు. కాళేశ్వరం నీళ్లతో చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు నిండుకుండల కనిపిస్తున్నాయన్నారు. మండుటెండల్లో సైతం మండలంలో ఎక్కడ చూసిన పచ్చని పంట పొలాలు కనిపిస్తున్నాయన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రాగుల సారయ్య, ఎడ్ల సోమిరెడ్డి, కోల రమేష్‌గౌడ్, ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, కిష్టరెడ్డి,, మల్లయ్య, రామచంద్రారెడ్డి, రాము, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్యమే ప్రధాన లక్ష్యం జన చైతన్య యాత్ర


జన చైతన్య యాత్ర దృశ్యం

**బెజ్జంకి, మార్చి 26, ప్రభాతవార్త :** ప్రజలను చైతన్య పరుస్తూ వారి సమస్యల పరిష్కారం, ప్రజాసంక్షేమం కోసం చేపట్టిన యాత్రనే జన చైతన్య యాత్ర అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. సిపిఎం అధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్ర ఆదివారం జిల్లాలో ప్రారంభమై మండల పరిధిలోని దేవక్కపల్లికి చేరుకోవడం సిపిఎం నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాజకీయ లబ్ది కోసం లేక పార్టీ లబ్ది కోసం నిర్వహించే యాత్ర కాదని ప్రజల కోసం నిర్వహిస్తున్న యాత్ర అన్నారు. రాబోయే రోజుల్లో బిజెపికి గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అముదాల మల్లారెడ్డి, తిప్పారపు శ్రీనివాస్, మండల నాయకులు పాల్గొన్నారు.

## మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**బెజ్జంకి, మార్చి 26, ప్రభాతవార్త :** వివిధ కారణాలతో మృతి చెందిన తోటి మిత్రులు ఉడుత రాములు, కొ ం కటి బాబు, బండోజు వీరబ్రహ్మం కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోలే వని తెలిసి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని 1988-89 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు వారి కుటుంబాలను పరామరి ్శంచారు. అనంతరం ప్రతి కుటుంబానికి రూ.10,116 ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దా మోర శంకర్, మచ్చ వెంకటేశం, నరెడ్ల శ్రీను, బోట్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**


ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్‌టౌన్, మార్చి26, ప్రభాతవార్త** పరిసరాల శుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని 15వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డులోని మహిళలతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించారు.

**రెండవ వార్డులో...**

హుస్నాబాద్ పట్టణంలోని రెండవ వార్డులో వార్డు కౌన్సిలర్ బోజు రమాదేవివీరేందర్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలతో వారు ప్రతిజ్ఞ చేపించి మాట్లాడుతూ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు తమ పరిసారలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

**అబ్ ఇన్‌బెవ్ ఇండియా నీటి పరిరక్షణ కార్యక్రమాలు**

అబ్ ఇన్‌బెవ్ ఇండియా నీటి పరిరక్షణ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు వెల్లడించింది. ఈ కార్యక్రమాలతో 2025నాటికి రెండు రేట్లు అధికంగా నీటి పరిరక్షణ మెరుగుపచనుంది. ప్రస్తుతం నీటి ఎద్దడి జిల్లాల్లో అమలు చేస్తున్నారు. ఈ జిల్లా తెలంగాణ మహారాష్ట్ర, హర్యానా, రాజ స్థాన్, కర్నాటలలో ఉన్నాయి. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యర్థ జలాలశుద్ధి రీసైక్లింగ్ గ్రౌండ్ వాటర్ రీచార్జ్ వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ఉన్నాయి.

**ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం**

ప్రపంచ నీటి దినోత్సవం 2023 సందర్భంగా కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖా మంత్రి నరేంద్ర సింగ్ తోమార్ దివంగత భారత ప్రధాని మరియు భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి నాయకత్వాన్ని వేనోట పొగిడారు. ప్రధానమంత్రి నివాసంలో వ్యవసాయం చేయడానికి ఆయన చేపట్టిన కార్యక్రమాలు భారతీయ రైతులు ఇప్పుడు ఆహార ధాన్యాల పరంగా స్వీయ సమృద్ధి సాధించడంలో స్ఫూర్తినందించాయన్నారు. 1965 ఆహార సంక్షోభం ఎదురైనప్పుడు లాల్‌బహదూర్ శాస్త్రి తన అధికారిక నివాసంలో వ్యవసాయం చేయడం మాత్రమే కాదు మన దేశ రైతులను జైజవాన్ జైకిసాన్ నినాదంతో వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లాల్సిందిగా పిలుపునిచ్చిన ఆయన ఇప్పుడు దేశం స్వీయ సమృద్ధిసాధిం చడంలోనూ తోడ్పడ్డారు. ఆయనను ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనుసరిస్తున్నారన్నారు.

# గులాబీ సైనికులు బిఆర్‌ఎస్ పార్టీకి గుండె బలం

## ఎమ్మెల్యే సతీష్‌కుమార్


అత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**కోహెడ, మార్చి 26, ప్రభాతవార్త :** గులాబీ సైనికులు బిఆర్‌ఎస్ పార్టీకి గుండె బలమని..గులాబీ శ్రేణులను కంటికి రెప్పలగా సిఎం కెసిఆర్ కాపాడుకుంటున్నారని హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్‌కుమార్ అన్నారు. కోహెడ మండల కేంద్రంలోని సింగరాయ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన బిఆర్‌ఎస్ అతీ ్మయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి గడపకు కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని దేశంలోనే తెలంగాణ పథకాలు అదర్శంగా నిలుస్తున్నాయన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మరో మారు గులాబీ జెండాను ఎగరవేసి హ్యాట్రిక్ సాధించేలా ముందుకు సాగుదామన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సమన ్వయం చేయడానికి అత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలిపామన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత బిఆర్‌ఎస్ సర్కారు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. దేశానికే తెలంగాణ అదర్శంగా నిలుస్తుందన్నారు. బీఆర్‌ఎస్‌ను బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేద్దామన్నారు. ఉనికి కోసం కాంగ్రెస్ అరాటపడుతుంటే..మతం పేరిట బిజెపి చౌకబారు రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు అరోపణలు, విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. కోహెడ మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. మండలంలో 45 వేల పెన్షన్లు చెల్లించడం జరుగుతుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కర్ర శ్రీహరి, శ్యామల నాగరాజు, మధుసూదన్‌రావు, కొక్కుల కీర్తి సురేష్, అవుల మహేందర్, పెర్యాల దేవేందర్‌రావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపి స్వర్గీయ ధర్మభిక్షం సేవలు చిరస్మరణీయం

**తెలంగాణ రాష్ట్ర గీతపనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్**


మాజీ ఎంపి స్వర్గీయ ధర్మభిక్షం వర్ధంతి సందర్భంగ చిత్రపటంకు పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ గీతకార్మిక పనివారల సంఘం నాయకులు నివాళులు అర్పించిన దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 26, ప్రభాతవార్త** స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధపోరాట యోధుడు, మాజీ ఎంపి స్వర్గీయ బొమ్మగాని ధర్మబిక్షం సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర గీతపనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం శామీర్‌పేటలోని క్రాంతిభవన్ వద్ద మాజీ ఎంపి బి.ధర్మబిక్షం 12వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ భాతర స్వాతంత్ర్య సంగ్రామంలో ఎన్నో త్యాగాలు. ఎన్నో బలిదానాలు జరిగినప్పటికీ ధైర్యంతో దేశం కోసం, తెలంగాణ సాధన కోసం పోరాడిన మహనీయులు బి.ధర్మబిక్షం అని కొనియాడారు. గీత కార్మికుల, కల్లు వృత్తిదారుల కోసం హక్కులను సాదించుకోవటానికి ధర్మబిక్షం చేసిన కృషి చారిత్రాత్మకమని అన్నారు. గీతకార్మికుల శ్రేయస్సు కోసం, కల్లువృత్తిదారుల హక్కుల, సంక్షేమం కోసం పాటుపడిన నాయకులు ధర్మబిక్షం అని ఆయన గుర్తు చేశారు. ప్రతి కల్లువృత్తిదారుల సంఘాల కోసం తాటి, ఈత వనం ఏర్పాట్ల కోసం ప్రభుత్వ భూమి కేటాయింపు కోసం పోరాడి జిఓలు సాధించారని ఆయన గుర్తు చేశారు. మాజీ ఎంపి స్వర్గీయ ధర్మబిక్షం ఆశయ సాదనకు అందరు కృషి చేయాలని డిజి సాయిలుగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో గీతకార్మిక జిల్లా ఉపాధ్యక్షులు ఎ.భాస్కర్‌గౌడ్, జిల్లా నాయకులు టి.రాములుగౌడ్, మండల నాయకులు ఎ.బిక్షపతిగౌడ్, డి.యాదగిరిగౌడ్, డిజి మురలీగౌడ్, శాఖా కార్యదర్శి డి.భూమయ్య, మధుగౌడ్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు డిజి నాగరాణి, స్వాతి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలి : ఎమ్మెల్యే


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, మార్చి 26, (ప్రభాతవార్త) :** మోసపూరిత మాటలతో ప్రజలను మభ్య పెట్టే విధంగా వ్యవహరిస్తున్న ప్రతిపక్షాల కుట్రలను ముందే పసిగట్టి గ్రామీణ స్థాయి నుంచి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏవీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఫరూఖ్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరై పార్టీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వం ఒక్క బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం మన ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడలేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. గత 8 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదిగిందని అన్నారు. రాబోయే కాలంలో ముచ్చటగా మూడో సారి అధికారం చేపట్టాలని, అందుకు ప్రతి కార్యకర్త, నాయకులు ఎంతో కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మోసపూరిత మాటలతో ప్రజలను మభ్య పెట్టే దోరని అవలంభిస్తున్నారని వారి కుట్రలను తిప్పికొట్టి ప్రజలకు అర్థమయ్యే విధంగా మనం పోరాటం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, మాజీ ఛైర్మన్ విశ్వం, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, సీనియర్ నాయకుడు వంకాయల నారాయణరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


జుంటుపల్లి శ్రీ సీతారామ స్వామి వారిని దర్శించుకున్న సిఐ.రాంబాబు

## జాతర ఉత్సవాలకు గట్టి బందోబస్తు

**-తాండూరు గ్రామీణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు**

**యాలాల మార్చి 26, ప్రభాతవార్త :** తాండూరు గ్రామీణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాంబాబు ఆదివారం యాలాల మండలంలోని జుంటుపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని సందర్శించి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 30వ తేదీ నుంచి జుంటుపల్లి శ్రీ సీతారామస్వామి జాతర ఉత్సవాలు జరగనున్నాయి. ఈ క్రమంలో సిఐ స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు రాంబాబు తెలిపారు. తాండూరు ప్రాంతంలో జరుగు ముఖ్యమైన జాతర ఉత్సవాలు శ్రీభద్రేశ్వర జాతర ,ముద్దాయిపేట శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలతో పాటు ప్రతి ఏటా జుంటుపల్లి శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవం, జాతర ఉత్సవాలు అంగరంగవైభవంగా జరగనుంది. ఉత్సవాలు ప్రశాంత వాతవారణంలో జరిగే విధంగా పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ప్రజలు స్వామి వారి ఉత్స వాలు భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని సిఐ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు యాలాల ఎస్ఐ, అరవింద్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## కన్నుల పండువగా వెంకటేశ్వరస్వామీ వారి కళ్యాణ మహోత్సవం

**యాలాల మార్చి 26, ప్రభాతవార్త :** యాలాల మండలంలోని బండమీదిపల్లి గ్రామంలో కొలువైన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. 11వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్సవ విగ్రహాలను ఏరేగింపు నిర్వహించారు. విగ్రహ దాతలు ఎస్‌బిఐ మేనేజరు రామకృష్ణ, విజయగౌరి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ ఉత్సవాలు అంగరంగవైభవంగా జరిపారు. కళ్యాణ ఉత్సవాలకు స్థానిక ప్రజలతో పాటు చుట్ట పక్కల ప్రాంతాల నుంచి భక్తులు భారిగా తరలి వచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంతకు ముం దు అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారి హరినాథ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలుగ్రామస్తులు పాల్గొన్నారు.


కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**- ఫరూఖ్‌నగర్ బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం**

**- భారీగా తరలి వచ్చిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు**

**కడ్తాల్, మార్చి 26 ప్రభాతవార్త :** అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్వకుర్తి ముఖ్య కేంద్రాలలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 28న కడ్తాల్, ఏప్రిల్ 3న ఆమనగల్, 5న ముద్విన్, 7న ఆర్కపల్లి, 12న చుక్కాపూర్, 16న గట్టు, ఇప్పలపల్లి, 19న మాడ్గుల, 21న ఇర్విన్, 22న వెల్జాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రంలోని ఎంబిఎ గార్డెన్‌లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి కడ్తాల్, మక్తమాధారం, రావిచెడ్, న్యమతాపూర్, చల్లంపల్లి, వంపుగూడ, సాలార్‌పూర్, పెద్ద వేములోని బావితండా, అనుమాస్‌పల్లి, చల్లంపల్లి, గానుగుమర్ల తండా, బాలాజీనగర్ తండా, రెక్యాతండా, మైసిగండి గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. పార్టీ బలోపేతం, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్, జడ్పీటిసి దశరథ్ నాయక్, సింగిల్ విండో ఛైర్మన్ వెంకటేష్‌గుప్తా, సర్పంచ్‌లు గూడూరు లక్ష్మినరసింహరెడ్డి, భారతమ్మ నరసింహగౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వీరయ్య, ఎంపిటిసిలు లచ్చిరాంనాయక్, గోపాల్, ప్రియా రమేష్, మార్కెట్ డైరెక్టర్ మాదారం నర్సింహగౌడ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**సింక్రోనీకి గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా గుర్తింపు**

ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ సింక్రోనీ 2023 నాటి ఆవిష్కరణల సంస్కృతిని నిర్మంచే భారతదేశ అత్యుత్మ సంస్థల్లో ఒకటిగా గ్రేట్‌ప్లేస్ టు వర్క్ ఇండియా గుర్తించింది. దేశంలో టాప్ 50లో ఒకటిగా సింక్రోనీకి ర్యాంక్ అందుకుంది. సింక్రోనీ ఉద్యోగులే తొలుత సంస్కృతికి తమ ఉద్యోగులకు సాను కూల సాదికారత కలిగిన పని సంస్కృతిని నిర్మించాలనే నిబద్ధతకు నిదర్శనంగా నిలువనుందన్నారు.


ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు చెక్కు అందిస్తున్న చక్రధర్‌గౌడ్

## రాష్ట్ర సర్కారు కౌలు రైతులను, రైతులను పట్టించుకోవడం లేదు

**ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం : చక్రధర్‌గౌడ్**

**సిద్దిపేట రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బిఆర్‌ఎస్ సర్కారు కౌలు రైతులను, రైతులను పట్టించుకోవడం లేదని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ చక్రధర్‌గౌడ్ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల శివారులో బైరి అంజయ్య గార్డెన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అత్మహత్య చేసుకున్న 150 మంది కౌలు రైతుల కుటుంబాలకు రూ. 1 లక్ష చొప్పున అర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాను సిద్దిపేట రైతులకు సేవ చేయడానికి వస్తే అధికార పార్టీ నాయకులు ఓర్వలేక తనపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించారని అవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమమే తన ధ్యేయమన్నారు. ప్రభుత్వం రైతులకు, కౌలు రైతులకు చేయని పనులు తాను చేస్తున్నానని తెలిపారు. దసరాకి సిద్దిపేట నియోజకవర్గంలో ఎకరం లోపు భూమి ఉన్న రైతుల లక్ష లోపు బ్యాంకు రుణాలను తానే చెల్లిస్తానని తెలిపారు. ఫౌండేషన్ అధ్వర్యంలో చక్రధర్ అన్న అభ్యుదయ నిధి ద్వారా నియోజకవర్గంలోని ప్రతి మహిళికి రూ.500 అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు ఫౌండేషన్ అండగా నిలుస్తుందన్నారు. విడతల వారీగా అత్మహత్యలు చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు అర్థిక సహాయం అందిస్తానని తెలిపారు. సమావేశంలో ఫౌండేషన్ డైరెక్టర్ అరోషి కరెడ్డి, న్యాయవాది శరత్, ఫౌ ండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తకుప్ప డంపులుగా హుస్నాబాద్ మురికికాలువలు ...!

**హుస్నాబాద్, మార్చి26, ప్రభాతవార్త :** స్వచ్ఛసర్వేక్షణ్ లక్ష్యంగా హుస్నాబాద్ మున్సిపాలిటీ పాలకవర్గం అధికారులు ఎంత ఎత్తున ప్రచారం చేస్తూ అవగాహన కల్పించినా కొందరు ప్రబుద్ధులు ఇంకా ఆ మత్తును వీడకుండా మురికికిలువలు తమకు చెత్తకుప్ప కేంద్రాలుగా చేసుకుంటున్నారు. ఇది స్వయాన మున్సిపల్‌చైర్‌పర్సన్‌కు చెందిన వార్డులో ఈ తతంగం సాగుతోంది. ఈ మేరకు పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ దేశవాప్యంగా రెండుమార్లు అవార్డులు చేజిక్కుంచుకున్నా పట్టణప్రజలు కొందరిలో ఇంకా మార్పు రావడం లేదని పట్టణంలోని నెహ్రూరోడ్డులోని ప్రధాన రహదారిలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో ఇక్కడి ప్రజలతో సైతం సదరు వ్యక్తి గొడవకు దిగుతున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇదే కాకుండా సదరు వ్యక్తి తన దుకాణస ముదాయాన్ని ఆరుబయట వస్తువులను తగలేస్తూ సమీప కుటుంబీకుల ఇళ్ళు కన్పించకుండా రహదారిలో బ్లాక్ చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ పాలకవర్గంతో పాటు అధికారులు జోక్యం చేసుకుని సదరు వ్యక్తి ఆగడాలను అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## చౌడుతండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయండి


ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు వినతీ పత్రం అందిస్తున్న ఎంపిపి, జడ్పిటిసి

**హుస్నాబాద్, మార్చి26, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలంలోని చౌడుతండా, బోదర్వగుతండా, మం జ్యతండాలను కలుపుకుని చౌడుతండాను నూతన గ్రామ పంచా యతీగా ఏర్పాటు చేయాలని అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మీభీలునాయక్, జడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్‌లు ఆదివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు దరావత్ తిరుపతినాయక్, బిఆర్‌ఎస్ అక్కన్నపేట మం డల అధ్యక్షుడు పెసరు సాంబరాజు, సీనియర్ నాయకులు రాంరెడ్డి, నునావత్ మోహన్‌నాయక్, రాజునాయక్, సుధాకర్‌నాయక్, జవహర్‌లాల్‌నాయక్‌తో పాటు తండాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**పేస్కేల్ వర్తింపజేయాలని మంత్రి హరీష్‌రావుకు వినతి**


మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం అందించిన దృశ్యం

**నర్సాపూర్, మార్చి26, ప్రభాతవార్త :** సెర్ప్ మండల సమైఖ్యలో పనిచేస్తున్న అకౌంటెంట్లకు, ఆపరేటర్లకు, అంటెండర్‌కు పేస్కేల్ వర్తింపజేయాలని కోరుతూ ఆదివారం సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావును కలిసి అకౌంటెంట్లు ఆపరేటర్లు అంటెండర్లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్లు మల్లేషం, సురేష్ , రమాదేవి, మమత, ధనలక్ష్మి, శ్వేత, స్వామి, జ్యోతి పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**బషీరాబాద్, మార్చి26, ప్రభాతవార్త:** కుటుంబ కలహాల కారణంగా ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బషీరాబాద్ మండల పరిధిలో చోటుచేసుకుంది. బషీరాబాద్ ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. పెద్దముల్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన దాసరి నరేష్, జీవన్గి గ్రామానికి చెందిన మౌనికతో 6 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీళ్ళిద్దరి మధ్య తరుచూ గొడవలు జరుగుతుండేవని గ్రామ పెద్దలు, బంధువులు నచ్చజెప్పే వారని. శనివారం రాత్రి భార్యభర్తల మధ్య గొడవ జరగడంతో మౌనిక ఇద్దరు పిల్లలను తీసుకుని బయటికి వెళ్ళిపోవటంతో ఇంట్లో ఒంటరిగా ఉన్న వ్యక్తి మనస్థాపానికి గురి చెంది చీరతో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి సావిత్రి ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించటం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

**బాలికల ఉజ్వల భవిష్యత్తుపైనే దృష్టి**

**శంషాబాద్ భోంగ్రీల్లో భరోసా కేంద్రాల నిర్మాణం**

బాలికల ఉజ్వల భవిష్యత్తుపైనే అధికంగా దృష్టి సారించామని బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంఈ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. ఆడపిల్లలను (బంగారు తల్లులు) శక్తివంతం చేయడంద్వారా నిజమైన సంపదను సహసృష్టించే ఉద్దేశం నెరవేరుతుందన్నారు. జంట రాష్ట్రాలైన తెలంగాణ, ఏపీ సురక్ష, స్వశక్తి ఆహ్లాద ప్రేరణ అనే నాలుగు కార్యక్రమాల ద్వారా ఇప్పిటివరకు లక్షాయాభై వేలమంది ఆడపిల్లల జీవితాలను మార్చడంలో బిల్డింగ్ బ్లాక్ గ్రూప్ ముందుండట గర్వించదగిన విషయన్నారు.



శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## అన్నదాతలకు అండగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం

**ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**సిర్గాపూర్, మార్చి 26 ప్రభాతవార్త:** అన్నదాతలకు అండగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఉందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిర్గాపూర్ మండలం బోక్కస్‌గామ్ గ్రామంలోగల ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో శెనిగెల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీ జార మహిపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అధ్యక్షురాలు మాధవరావు పాటిల్,పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాములు, ఖేడ్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ ఎంపీటీసీ కృష్ణగౌడ్, నాయకులు జ్నానేశ్వర్, తదితర గ్రామాల ప్రజలు, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కుస్తీ పోటీలు



హన్మంతరావుపేటలో కుస్తీ పోటీల్లో పాల్గొన్న మల్లయోదులు

**నారాయణఖేడ్, మార్చి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని హన్మంత రావుపేటలో జాతర ఉత్సవాల్లో భాగంగా రెండు రోజులుగా కుస్తీ పోటీలు కొనసాగాయి. సర్పంచ్ దత్తు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ కుస్తీ పోటీలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి మల్లయోదులు కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు తరలివచ్చారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిగా ఐదు తులాల వెండి కడియం మహారాష్ట్రాకు చెందిన పహిల్వాన్ కైవసం చేసుకున్నాడు. కాగా గ్రామంలో వారం రోజుల నుంచి నాటకం ప్రదర్శన కొనసాగాయి. వారం రోజుల నుంచి జనాలు తరలిరావడంతో గ్రామం మొత్తం జనంతో నిండిపోయింది. అనంతరం జాతర చివరి రోజు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో బండి సంజయ్‌కు సన్మానం



బండి సంజయ్‌ను సన్మానిస్తున్న బిజెపి కౌన్సిలర్ రాజేశ్వరి మాణిక్‌రావు

**సదాశివపేట, మార్చి 26, ప్రభాతవార్త:** కర్ణాటకలోని బసవకళ్యాణ్‌లో ఆదివారం జరిగిన బిజెపి కార్యక్రమంలో పాల్గొని తిరిగి హైదరాబాద్ వెళుతున్న ఆ పార్టీ రాష్ట్ర రథసారధి, ఎంపి బండి సంజయ్‌ను ఘనంగా సన్మానించారు. బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ రాజేశ్వరి మాణిక్‌రావు తన నివాసానికి బండి సంజయ్‌ను ఆహ్వానించి శాలువాతో సత్కరించి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా అందరివాడు మహాత్మా విశ్వ గురు బసవేశ్వర విగ్రహాన్ని బండి సంజయ్‌కు బహుకరించారు. సంగారెడ్డి జిల్లాలో బిజెపి స్థితిగతులపై కౌన్సిలర్‌తో ఆరా తీసినట్లు తెలుస్తోంది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో ప్రజలు బిజెపి ఆదరించనున్నారని, అందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి స్థల పరిశీలన



ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, మార్చి 26, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ సన్నిదిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణానికి ఆదివారం స్థలాన్ని పరిశీలించారు. రాష్ట్ర ముదిరాజ్ సంఘం మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో రూ. 2 కోట్ల వ్యయంతో భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజులు తెలిపారు. ఈ నెల 27న భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, సంఘం బాధ్యులు సాయిబాబా, అల్లుడు కృష్ణ, బోయిని కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ గెలుపునకే ఆత్మీయ సమ్మేళనాలు

**-జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ వెంకట్‌రామ్‌రెడ్డి**

**జహీరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితి (బిఆర్‌ఎస్) విజయం సాధించడానికే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు గ్రామాల వారిగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బిఆర్‌ఎస్ జిల్లా ఇంచార్జి ఎమ్మెల్సీ వెంకట్‌రామిరెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెంకట్‌రామిరెడ్డి జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావుతో కలిసి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బిఆర్‌ఎస్ పార్టీ దేశంలో అధికారంలోకి రాగానే రైతు బంధు పథకానిన అమలు చేయనున్నారన్నారు. ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆదేశాల మేరకు త్వరలోనే ఆత్మీయ సమ్మేళన తేదీలను ఖరారు చేస్తారన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎం శివకుమార్, మైనార్టీ కార్పోరేషన్ సభ్యులు మహ్మద్ తన్వీర్, మున్సిపల్ మాజీ చైర్మన్ మంకాల్ సుభాష్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, మొగుడంపల్లి, కోహీర్ మండలాల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు యాదవ్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, పాండు రంగారెడ్డి, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వెంకట్‌రామిరెడ్డి, ఎమ్మెల్యే మాణిక్‌రావు

# రాహుల్‌పై అనర్హత వేటు.. మోడీ నియంతృత్వానికి పరాకాష్ట

**పిసిసి ప్రతినిధులు మ్యాడం బాలకృష్ణ, చౌదరి సుప్రభాతరావు**



నిరసన దీక్షకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి 26 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై ఎంపీగా అనర్హత వేటు వేయడం ప్రధాని మోడీ దురహంకారం, నియంతృత్వానికి పరాకాష్ట అని మెదక్ పీసీసీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ అన్నారు. రాహుల్‌పై అనర్హత వేటుకు నిరసనగా హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఆదివారం టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేపట్టిన నిరసన దీక్షకు మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పీసీసీ ప్రతినిధులు మ్యాడం బాలకృష్ణ, చౌదరి సుప్రభాతరావు ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ నేతలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రకు మంచి స్పందన రావడంతో కేంద్ర ప్రభుత్వం జీర్ణించుకోవడం లేదన్నారు. రూ. లక్షల కోట్ల ప్రజా ధనాన్ని అదానీ సంస్థలకు మోడీ ఎలా దోచిపెట్టారో రాహుల్‌గాంధీ ప్రజలకు వివరించారన్నారు. దీనిపై ప్రశ్నించినందుకే కేంద్ర పాలకులు ఆయనపై పగపట్టి లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయించారన్నారు. రాహుల్ గాంధీని కాపాడుకునేందుకు ప్రతి కాంగ్రెస్ నేత నడుం బిగించాలన్నారు. మోడీ, కేసీ ఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నార న్నారు. వారి నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలన్నారు. తరలి వెళ్లిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, హఫీజ్ మొల్సబ్, మెదక్ మండల అధ్యక్షులు కె. శంకర్, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీ సీలు శివకుమార్, ప్రసాద్‌గౌడ్, రామాయంపేట ఎంపీటీసీ నాగులు, రామాయంపేట పట్టణ కార్య దర్శి అల్లాడి వెంకటేష్, రామాయంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్. వెంకన్న, రవినాయక్, రవిచంద్ నాయక్, నర్సింలు నాయక్, రమేష్, రామచంద్రం, నరేష్, గుండు శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ సల్మాన్, నవీన్ చౌదరి, మనికంఠ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇంచార్జి ఎమ్మెల్సీ వెంకట్‌రామిరెడ్డి

## కెసిఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**-నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ వెంకట్‌రామిరెడ్డి**

**సదాశివపేట, మార్చి 26, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు భారతదేశానికే ఆదర్శంగా ఉన్నాయని నియోజకవర్గ ఇంచార్జి ఎమ్మెల్యే వెంకట్‌రామిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సారధ్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్సీ వెంకట్‌రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చింత ప్రభాకర్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందించామని, ప్రజలకు సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించాలన్నారు. తెలంగాణలోని ప్రతి వ్యక్తి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందుకున్నవారే అన్నారు. తెలంగాణ తరహాగా భారత దేశ ప్రజలకు సైతం సంక్షేమ పథకాలను అందించేందుకే బిఆర్‌ఎస్ పార్టీని ప్రారంభించారని, అధికారంలోకి రాగానే తెలంగాణలోఅమలు చేస్తున్న పథకాలు భారత దేశంలో సైతం అమలు చేస్తామన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం నుంచి చింత ప్రభాకర్ ఘనంగా విజయం సాధించేలా ప్రతి కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మల్కాపురం శివకుమార్, వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, సిసిడి చైర్మన్ బుచ్చిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు హకీం, నాయకులు, ప్రజాప్రతినిధులు ఆత్మకూరు నాగేష్, ఎంపిపి తోట యాదమ్మ, మండల ప్రధాన కార్యదర్శి ఆరిఫోద్దిన్, నాయకులు సత్యనారాయణ, అల్లం లలిత, లక్ష్మారెడ్డి, నవీన్‌కుమార్, రాజు, శ్రీనివాస్, నాగేష్, పెద్ద గొల్ల శ్రీహరి, ఏసు తదతరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

**జహీరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** మండలంలోని హోతి(బి) గ్రామంలో మార్చి 20వ తారీఖున ప్రారంభించిన ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-2 శిబిరం ఆదివారంతో ముగిసినట్లు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, జాతీయసేవా పథకం చైర్మన్ డాక్టర్ అస్లాం ఫారుఖీ తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గ్రామంలో పారిశుద్య పనులు, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారన్నారు. గ్రామంలో నిరక్షరాస్యత, నిరుద్యోగులపై సర్వే నిర్వహించారన్నారు. గ్రామంలో శిబిరం ఏర్పాటు చేయడం పట్ల గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామస్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాజు, మాజీ సర్పంచ్ మహమ్మద్ పర్వేజ్, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1, 2 కో-ఆర్డినేటర్లు రాములు, డాక్టర్ ఆయేషా బేగం, తెలుగు అధ్యాపకులు శంకుతల, మైనార్టీ గురుకుల అల్గోల్ కళాశాల ప్రిన్సిపాల్ కెఎస్ జమీల్, విద్యార్థులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం

**-ఆలయం ఎదుట బోనం నైవేద్యాలు**

**కౌడిపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:** తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం ప్రభుత్వ సెలవుదినం కావడంతో అమ్మవారి ఆలయాన్ని ఉదయంనుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈఓ మోహన్‌రెడ్డి, చైర్మెన్ తాళ్ల గోపాల్‌రెడ్డి, అర్చకులు శ్రీనల్లపోచమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన చేసిన తర్వాత భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు ఒడి బియ్యం పోసి, పూజలు నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు. కాగా భక్తులకు ఎలాంటి ఆసౌర్యాలు కలగకుండ ఈఓ సిబ్బందితో మౌలిక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో తునికి గ్రామ ఉప సర్పంచ్ కొండల్‌రెడ్డి, ఆలయ జూనియర్ ఆసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, గ్రామ పెద్దలు బండి సాయాగౌడు, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.



బోనాలు తీసుకెళుతున్న మహిళలు



దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న టీజేఎస్ కన్వీనర్ ఆశప్ప3

## దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి

**-టిజెఎస్ కన్వీనర్ మొగుడంపల్లి ఆశప్ప**

**జహీరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం పరిహారం అందించాలని టీజేఎస్ కన్వీనర్ మొగుడంపల్లి ఆశప్ప డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా పంటలకు నష్టం ఏర్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకన్న పాపన పోలేదని, రైతులను ఆదుకోవడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆరోపించారు. ఈ మారైన రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి కల్వంకుంట్ల చంద్రశేఖర్‌రావుకు సూచించారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు రాథోడ్, నాయకులు అంబులాల్ రాథోడ్, ప్రేమ్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం అమానుషం

**టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**



ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నర్సాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:** జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై పార్లమెంట్‌లో అనర్హత వేటువేయడం, సభ్యత్వాన్ని రద్దు చేయడం అమానుషమని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, రవిందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకుల మానవహారంగా ఏర్పడి బిజెపి డౌన్‌డౌన్, నరేంద్రమోడి డౌన్ డౌన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో గంట పాటు ట్రాఫిక్ స్తంబించిపోయింది. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పాదయాత్రకు మంచి స్పందనరావడంతో జీర్ణించుకోలేని బిజెపి ఓటమి భయంతోనేపార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసిందన్నారు. ఓట్లరాజకీయం చేస్తూ బిజెపి ప్రభుత్వం మతాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా రాహల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని పునరుద్దరించాలని, లేని పక్షంలో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేషం, శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, రిజ్వాన్, మాజీ సర్పంచ్ అశోక్, నాయకులు రాధాకృష్ణాగౌడ్, శ్రీశైలంయాదవ్, సురేశ్‌నాయక్, మండల ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్,మల్లేష్‌యాదవ్, మైనార్టీ అధ్యక్షులు అజ్మత్, రశీద్, కౌడిపల్లి పాషాబాయ్, ఇతర మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇతర మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవద్గీత వార్షికోత్సవం

**రామాయంపేట, మార్చి 26, ప్రభాతవార్త :**

రామాయంపేటలో ఘనంగా భగవద్గీత వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఉదయం నగర సంకీర్తనలు, అనంతరం 18 అధ్యాయంల పారాయణం గావించారు. అనంతరం డి.కుమార శర్మ, బల్ల రాజయ్య ప్రవచనాలను భక్తులు శ్రద్ధగా విన్నారు. అనంతరం గురువులను భగవద్గీత సేవా సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రతిరోజు ఉదయం 7.30 గంటలకు పారాయణాలు జరుగుతాయని, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చంద్రమౌళి, రామలింగం, గంగం అంజయ్య, గుండు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల వనదుర్గా భవాని మాత సన్నిధిలో భక్తుల సందడి

**పాపన్నపేట, మార్చి 26, ప్రభాతవార్త:**

ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో కోలాహలంగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పిల్లాపాపలతో ఆలయానికి చేరుకున్నారు. మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి బోనాలతో వెళ్లి అమ్మవారికి సమర్పించుకున్నారు. కుంకుమార్చన, ఒడిబియ్యం నింపడంలాంటి పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, మండలి సభ్యులు మనోహర్, ఇఓ సార శ్రీనివాస్ సిబ్బందితో కలసి తగు చర్యలు తీసుకున్నారు. భక్తులతో ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ విజయ్‌కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.





వనదుర్గా భవాని మాతకు పూజలు చేస్తున్న పూజారి, అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

## అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు : ఎమ్మెల్యే

**సిర్గాపూర్, మార్చి 26 ప్రభాతవార్త:** అభివృద్ధికి ఆకర్షితులై పలు పార్టీల నుంచి బిఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిర్గాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో బాలయ్య, మోహన్, సాయిలు, రాములు, రవితోపాటు ఐదు కుటుంబాల వారు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు యాదవరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, ఉపాధ్యక్షులు భూమయ్య, పార్టీ నాయకులు లాలయ్య, వార్డు మెంబర్లు వీరయ్య, కాంగ్రెస్ నుంచి బిఆర్‌ఎస్‌లో చేరిన వారు బాలయ్య, మోహన్, ఉన్నారు.

## శాంతినికేతన్‌లో ఘనంగా రజతోత్సవ వేడుకలు



విద్యాలయ కరస్పాండెంట్ దంపతులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

**సదాశివపేట, మార్చి 26, ప్రభాతవార్త:** పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయంలో రజతోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పిల్లోడి జయమ్మ, వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్ మాణిక్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. 1998లో 49 మంది విద్యార్థులతో ప్రారంభమైన శాంతినికేతన్ విద్యాలయం దినదినాభివృద్ధి చెందుతూ ఉన్నత విద్యను అందుస్తూ రాణిస్తోందని ముఖ్య అతిథులు కొనియాడారు. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ మాలిపటేల్ ప్రభు, అరవిందశ్రీ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు రాములు, శ్రీనివాస్, నరేష్, శేఖర్, పాఠశాల వ్యవస్థాపకులు అరిగే చంద్రమౌళి, గాండ్ల శశికళ, గాండ్ల సుధాకర్, విద్యార్థులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం



యూనియన్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 26ప్రభాతవార్త:** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా 3వ,మహాసభ ఆదివారం సంగారెడ్డిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని అన్నారు. కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తుందని, ప్రజాస్వామ్య బద్దంగా సాధించుకున్న హక్కులు అమలుకు నోచుకోలేకపోతున్నాయని అన్నారు. గౌరవ వేతనంపేరుమీద శ్రమదోపిడి చేస్తూన్నారని అన్నారు. సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నీరుడు సాయిలు, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌పావని, సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలోద్దిన్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బంగా సమావేశం ప్రాంగణంలో యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈసమావేశంలో జిల్లా నూతన కమిటిని ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు మాణిక్యం**



క్రీడకారులతో డిసిసిబి ఉపాధ్యాక్షులు

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 26 ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడకారులు క్రీడస్పూర్తితో ముందుకు సాగాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డిసిసిబి) ఉమ్మడి మెదక్‌జిల్లా ఉపాధ్యాక్షులు పట్నం మాణిఖ్యం అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంస్థాయి ఓకరోజు వాలిబాల్ టోర్నమెంట్‌ను సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో పట్నం మాణిఖ్యం ఫౌండేషన్ ఆధ్యర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈసందర్బంగా జరిగిన సవేశంలో మాట్లాడుతూ క్రీడలతో క్రమశిక్షణ ఆలవడుతుందని. మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. గ్రామీణ క్రీడకారులను ప్రోత్సహించడానికి ఫౌండేషన్ ఆధ్యర్యంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈటోర్నమెంట్‌లో 24వాలిబాల్ జట్లు పాల్గొన్నాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియోషన్ అధ్యక్షులు ఐసి మోహన్, వైఎస్ ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, బిసి సంఘం జాతీయ ఉపాధ్యాక్షులు బీరయ్యయాదవ్, బిఆర్‌ఎస్ నాయకులు ప్రేమానందరం పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్

**సదాశివపేట, మార్చి 26, ప్రభాతవార్త:** మండలంలోని వెంకటాపూర్‌లో ఆదివారం వన్ డే క్రికెట్ టౌర్నమెంట్‌ను నిర్వహించారు. క్రికెట్ టోర్నీని తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి క్రీడాకారులు, యవకులు పెద్ద సంఖ్యలో చేరుకుని క్రికెట్‌ను ఆసక్తిగా కేరింతలు వేస్తూ తిలకించారు. టోర్నీ విజేత జట్టుకు 5వేల నగదు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు 3వేల రూపాయల నగదు బహుమతిని, కప్పును ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్, గ్రామ యువకులు నరేశ్ గౌడ్‌లు అందచేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నీ విజేత జట్టుకు బహుమతి అందచేస్తున్న దృశ్యం